జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు : 10



5 లో..

## ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదే

### పిహెచ్‌సీ డాక్టర్లు పాఠశాలలు

# వసతి గృహాలు సందర్శించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి) :**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు వసతి గృహాలను సాధారణంగా సందర్శించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలోని 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ చాంబర్ లో ఓపి,ఏ ఎన్ పి,మందులు ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు.ఆసుపత్రికి వస్తున్న తల సేమియా కేసులు, ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. టైఫాయిడ్ ...మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి**

**-మునగాల మండలంలో పైలెట్ గ్రామాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



వార్త 4లో



# సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు

**దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రాజెక్టు అధికారులు**

**ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది**

**26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగకు విడుదల**

వార్త 2లో

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న కడారి అనుకరణ

**మిర్యాలగూడ,ఆగస్టు 21, (ప్రజాజ్యోతి):-**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన కడారి అనుకరణకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగం నుండి గౌరవ డాక్టరేట్ పట్టా లభించింది. ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్స్ లర్ కుమార్ ఆమెకు డాక్టర్ అఫ్ ఫిల్సోఫీ (పిహెచ్డి) పట్టా అందజేశారు. విద్యా విభాగంలో మ్యాథమెటికల్ ఆటిట్యూడ్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్ ఎబిలిటీ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ సునీత పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు. డాక్టరేట్ పొందిన కడారి అనుకరణను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.






వార్త 2లో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలి**

# ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**ఆత్మకూర్ ఎం ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

పిఎచ్ సి లో ఎంత మంది డాక్టర్స్,సిబ్బంది ఉన్నారని అందరూ విధులకు సకాలంలో హాజరవుతున్నారా అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.ఆసుపత్రి లో మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయ అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాన కాలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్స్, పాములు కూడా ఏమైనా కరిచినపుడు వేయాల్సిన యాంటి వెనమ్ లాంటి ఇంజెక్షన్స్ ఉన్నాయా అని లేకుంటే వెంటనే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గత నెలలో ఈ మండలం పరిధిలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని డెలివరీలు అయ్యాయి, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని అయ్యాయ తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రి నార్మల్ డెలివరీ ల సంఖ్య పెరగాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కూడా మెరుగైన సేవలు ఉన్నాయని వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని అన్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు లు గర్భిణి స్త్రీ లతో ఎల్లపుడు మాట్లాడుతూ ఉండాలి. వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ ఉండాలి అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయ్యేలా చూడాలి అన్నారు. ఆసుపత్రి లో వాటర్ సమస్య ఉంది, వాష్ రూమ్ లు సరిగా లేవు అని ఆసుపత్రి సిబ్బంది చెప్పడంతో వెంటనే సంబధిత పంచాయతీ రాజ్ ఏ ఈ కి చెప్పి చ ని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు

## దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రాజెక్టు అధికారులు

## ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది

## ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది

## 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగకు విడుదల

**నాగార్జునసాగర్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రాజెక్ట్ అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు,శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బుధవారం సాయంత్రానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతు ఒడడంతో, ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు,ఈ సందర్భంగా దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు,మరియు మత్స్యకారులకు,హెచ్చరికలు జారీ చేశారు,ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో చేపల వేట చేస్తున్న మత్స్యకారులు,మరియు గ్రామస్తులు,
స్థానిక ప్రజలు కృష్ణా నదిలో చేపల వేట,స్థానాలు చేయడం,వంటివి పూర్తిగా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు,ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో,ప్రాజెక్టు నీటిమట్టం గణనీయంగా పెరుగుతుంది ఈ నేపథ్యంలో,ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి సమాచారం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా నీరు వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 4,85877, లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా ప్రాజెక్టు నుంచి దిగువకు,4,74,161లక్షల క్యూసెక్కుల నీరు
విడుదలవుతుంది,ప్రాజెక్టు రేడియల్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా,4,28,834 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో,20 గేట్లు 13 అడుగులు,6 గేట్లు10 అడుగుల,మేర నీటి విడుదల కొనసాగుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,
కాగా ప్రస్తుత నీటిమట్టం583.70, అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం



293.6854,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,023,క్యూసెక్కులు,ఎడమ కాలువ ద్వారా 6,022,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది, ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా
28,582,క్యూసెక్కులు,ఎస్ఎల్‌బీసీ
ద్వారా 2,400,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,ప్రాజెక్టు నుంచి పూర్తిగా దిగవ విడుదలయ్యే నీళ్లు 4,74161లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో అధికారులు,అప్రమత్తమై దిగువ ప్రాంతాల వారికి,హెచ్చరికలు జారీ చేశారు.

# పిహెచ్‌సీ డాక్టర్లు పాఠశాలలు వసతి గృహాలు సందర్శించాలి



(మొదటి పేజీ తరువాయి)

కేసుల్లో ఎక్కువగా చిన్నపిల్లలు వస్తున్నారని అందుకు గల కారణాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు పరిధిలోని వసతి గృహాలు పాఠశాలలను సాధారణంగా సందర్శించాలని, సందర్శించేముందు సంబంధిత హాస్టల్ వార్డెన్ లకు విషయాన్ని తెలియజేయాలని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించాలని,అవసరమైతే చికిత్స అందించాలని సూచించారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు.ఆస్పత్రిలో పనిచేసేందుకు అవసరమైన డాక్టర్లు ఉండాల్సిన అవసరం ఉందని ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృ నాయకును ఆదేశించారు.అన్ని రకాల వైద్య వైద్య నిపుణులు స్టాఫ్ నర్స్ సిబ్బంది ఉండే విధంగా ప్రారంభానికి ముందే చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డిసీ హెచ్ ఎస్ డాక్టర్ మాతృ నాయక్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ,తాహా సిల్దార్ శాంతి లాల్,ఎంపీడీవో సుజాత తదితరులు ఉన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి-ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి )**

మండల పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా అందరూ జరుపుకోవాలని ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలో స్థానిక పోలీస్టేషన్ లో ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వాకులు పూర్తి బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గణేష్ ఉత్సవాలు అలాగే నిమజ్జన శోభాయాత్ర ఏర్పాట్లు ప్రశాంత వాతావరణంలో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గణేష్ ఉత్సవ నిర్వాకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి

**నాంపల్లి, ఆగస్టు,20(ప్రజా జ్యోతి):**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్, నాంపల్లిలో కస్తూరిబా గాంధీ పాఠశాలను డిఈఓ సందర్శించారు. స్కూల్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుని, విద్యార్థుల హాజరు పరిశీలించారు. అనంతరం తరగతి గదికి వెళ్లి బోధన విధానం ,మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. అదేవిధంగా హాస్టల్ సందర్శించారు. విద్యార్థులు నీటి సమస్య ఉందని తెలుపగా, నీటి సమస్య పై ఎంపీడీవో శర్మతో చర్చించారు. గంటసేపు అధికంగా నీరు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనం, వంట గది, స్టోర్ రూమ్ పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలన్నారు. ఆయన వెంట నాంపల్లి ఎంఈఓ కే మల్లికార్జునరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, కేజీబీవీ ఎస్ ఓ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉన్నారు.

# యాదగిరిగుట్టలో వికలాంగులకు లైఫ్ మెడికల్ సిస్టమ్స్ వీల్ చైర్స్ పంపిణీ

**దివ్యాంగులకు బిల్చైర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ఆలేరు, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ తార్నాకకు చెందిన లైఫ్ మెడికల్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దైవ దర్శనానికి వచ్చే దివ్యాంగులకు ఉచితంగా 10 వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, లైఫ్ మెడికల్ సిస్టమ్స్ వారు సేవా దృక్పథంతో ముందుకొచ్చి వికలాంగుల కోసం వీల్ చైర్స్ అందించడం అభినందనీయమైన విషయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి తోడ్పాటు అందించాలని ఆశిస్తున్నాను. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. లైఫ్ మెడికల్ సిస్టమ్స్ అధినేత శ్రీ ఉషా కిరణ్ గారు ఈ కార్యక్రమానికి హాజరై వీల్ చైర్స్ ను వికలాంగులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, యాదగిరిగుట్ట టౌన్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి భరత్, గోలనాకొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఆలేరు పట్టణ నాయకుడు చిక్క శ్రవణ్, జిల్లా వికలాంగుల సొసైటీ అధ్యక్షుడు నరేష్, రాజేందర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, అలాగే లైఫ్ మెడికల్ సిస్టమ్స్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

**కోదాడ రూరల్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి)**



సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలో కొమరబండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీమ్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు.టీ సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, గంజాయి గేమింగ్ యాప్ మరియు లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందయ్య షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దశాబ్దం గడిచినా రోడ్డు పూర్తి చేయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ...! ప్రత్యేక ప్రజావాణిలో మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు ఫిర్యాదు

**మిర్యాలగూడ, ఆగస్టు 20,( ప్రజాజ్యోతి ):**



దశాబ్ద కాలం గడిచినా రోడ్డు పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెమడాల పరశురాములు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించినట్టు భీమవరం- సూర్యపేట రోడ్డు పరిస్థితి ఉందన్నారు. భీమారం - సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలకు అతి దగ్గర దారి అయిన, నిరంతరం వాహనాలు ఎక్కువగా తిరిగే మార్గాన్ని అధికారులు,గత పాలకులు పట్టించుకునే పాపాన పోలేదన్నారు. రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తరుచూ ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి,తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

## -రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

**మునగాల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):-**

అకాల వర్షాలకు వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను నియమించి పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం సుందరయ్య భవనంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అట్లాగే వ్యవసాయానికి యూరియా సమస్యను సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నదని అన్నారు. అధికారులు ఒకపక్క యూరియాకు ఎలాంటి కొరత లేదని అని ప్రకటిస్తున్న మరో పక్క రైతులు యూరియా కొరకు ధర్నా చేస్తున్నరు. పార్లమెంటులో కూడా పార్లమెంటు సభ్యులు యూరియా కొరకు ధర్నాలు చేస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సరియైన సమయంలో అందించకపోతే రైతులు నష్టపోతారన్నారు. కేంద్ర ప్రభుత్వ%శీ% ఈ వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్పి, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే భాగంగా వ్యవహరిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం సరియైన మార్గంలో వ్యవహరిస్తూ రైతు సంఘాన్ని అఖిలపక్షాల కమిటీలను సమావేశపరిచి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మీద సమీకరించి రైతులకు కావాల్సిన యూరియా ఎరువుల సమస్యలు పరిష్కరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ఎం వెంకటాద్రి, జి వినోద్, ఎస్ నాగరాజు, కిన్నెర ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## -అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి

## -మునగాల మండలంలో పైలెట్ గ్రామాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**మునగాల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):-**





పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత లకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం మునగాల మండలం, తాడ్వాయి గ్రామం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో వీధులను,మురికి కాలువలు, ఇంటి ముందు ఇంకుడు గుంట లేకుండా వాడుకున్న నీరు రోడ్లపై ప్రవహించటం, కలియ తిరిగి పరిశీలించారు.జ్వరంతో ఇబ్బంది పడి తగ్గిన వ్యక్తి తో ఆరోగ్యం ఎలా ఉంది? ఏ హాస్పిటల్ లో చూపించుకున్నావు? అని అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక పోవటం, పరిసరాల పరిశుభ్రత లోపించడం, కొన్ని చోట్ల చెత్తను ప్రజలు ఖాళీ ప్రదేశాలలో వేయటం, జన ఆవాసాల మధ్య పిచ్చి మొక్కలు గుబురుగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ప్రతి ఇంటికి ఇంకుడు గుంట నిర్మించాలని, వాడుకున్న వృథా జలాలు ఇంకుడు గుంటలోకి మళ్లీస్తే ఇండ్ల ముందు నీరు నిల్వ లేకుండా ఉంటుందని అన్నారు.ఎక్కువ మంది గ్రామ పంచాయతీ సిబ్బంది ని ఉపయోగించుకొని ప్రతి బజారు లో జేసిబి ల ద్వారా పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రతి బజారు లో డెమోపాస్ స్ప్రే, బ్లీచింగ్ వెదజల్లాలని, ఫాగింగ్ చేయాలని ఎంపిడిఓ ను ఆదేశించి తక్షణ సహాయం కొరకు 50,000 రూపాయల చెక్ ని అందజేశారు.మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని ప్రజలు ,ఈ విషయంలో భాధ్యతగా ప్రజలు అధికారులకు సహకరించాలని, తాజా ఆహారం తీసుకోవాలని, కాచిచల్లార్చి వడపోసిన నీరు త్రాగాలని ఇలా చేయటం ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని సూచించారు. తాడ్వాయి గ్రామం లో నిర్వహిస్తున్న జ్వర సర్వే పై డాక్టర్లను అడగగా జూలై నుండి ఇప్పటివరకు 6 వ విడత సర్వే నడుస్తుందని, 93 మంది జ్వరం కేసులు నమోదు అయ్యాయని, వాటిలో 5 డెంగ్యూ కేసులు నమోదు అవ్వగా, ప్రస్తుతం 2 ఆక్టివ్ గా ఉన్నారని కలెక్టర్ కు వివరించారు. ఎ యన్ ఎం లను, ఆశా వర్కర్లను తమ పరిధిలో బాలింత లు ఎంతమంది ఉన్నారు? గర్భిణీలు ఎంతమంది ఉన్నారు ?హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి ? గత నెలలో ఎంతమంది ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరి అవుతున్నారని? అడిగి తెలుసుకున్నారు.ఆదూరి సురేష్ కి చెందిన ఇందిరమ్మ ఇల్లును పరిశీలించారు. అలాగే కోట లక్ష్మి పూరి గుడిసె ఇంటిని పరిశీలించి అర్హత ఉంటే వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,కష్టాల లక్ష్మి,లోడంగి నాగ సైదమ్మ లు మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలనికలెక్టర్ కి విన్నపించుకున్నారు. అర్హత ఉంటే పరిశీలించి ఇవ్వాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. తహసీల్దార్ చంద్రశేఖర్,ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, వైద్యులు శ్రీశైలం, వినయ్, వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి రాము, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పాల్గొన్నారు.

# విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### అర్హత కలిగిన విలేకరులందరికీ ఇందిరమ్మ ఇల్లు



**ప్రతి విలేకరి బాధ్యతహితంగా పనిచేయాలి**

**విలేకరుల సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్..**

**సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్**

**దేవరకొండ, ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గిరిధర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ పట్టణంలోని విలేకరుల యొక్క ప్రధాన సమస్యలు కార్యక్రమం యొక్క ఎజెండా ఇందిర ఇండ్లు తదితర సమస్యల గురించి ఎమ్మెల్యే బాలునాయక్ విన్నవించడం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విలేకరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్హత కలిగిన విలేకరులకు ఇండ్ల స్థలాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు త్వరితగతిన జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న అర్హులైన ప్రజలకు సంక్షేమం అందేలా ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీడియా వహించాలి అని కోరారు. అదేవిధంగా, అతిత్వరలో దేవరకొండలో ప్రెస్ సంఘ భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు. శాసనసభ్యులు సమాజంలో విలేకరు వృత్తి గొప్పతనాన్ని వర్ణిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధానం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల విలేకరులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చండూరు ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

రాజీవ్ గాంధీ జన్మదినం సందర్భంగా మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి



నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీ ల ముఖ్య నాయకులు ఈ జయంతి వేడుకలకు హాజరై నివాళులు అర్పించారు.

# రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ఆత్మకూర్ ఎం ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని.షాప్ లైసెన్స్, ఎరువుల లైసెన్స్ లు తనిఖీ చేశారు.షాప్ లో ఉన్న యూరియా, డిఏపి స్టాక్ ని పరిశీలించడం జరిగింది.యూరియా పూర్తి గా అయిపోవడంతో వెంటనే సంబంధిత అధికారులకి ఫోన్ చేసి యూరియాను పంపించాలన్నారు.షాప్ లో ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతు తో మాట్లాడారు షాప్ యజమాని రేట్లు ఎక్కువ కి ఇస్తున్నడా, తక్కువ కి ఇస్తున్నారా అని ఆరా తీశారు. షాపు వాళ్లు ఈ యూరియానే కొనుగోలు చేయాలని ఏమైనా ఒత్తిడి పెడుతున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన మందులు, విత్తనాలు రిజిస్టర్లు ఉండాలని ఉండాలని అన్నారు. నానో యూరియా సరఫరా చేస్తున్నారా, గతంలో



నానో యూరియా వాడిన రైతులు ఉంటే వాళ్ళతో మాట్లాడి నానో యూరియా పంటలకి వాడటం వలన జరిగే లాభాన్ని మిగతా రైతులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయించాలి అన్నారు. నానో యూరియా యొక్క ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. వారి వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఈనెల 22న,వై టి పి ఎస్ భూ నిర్వాసితులకు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా జాబ్ కార్డుల పంపిణీ

## అభ్యర్థులను హైదరాబాద్ తరలించేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వెల్లడి




**మిర్యాలగూడ, ఆగస్టు 20,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టులో భూ నిర్వాసితులకు ఈనెల 22న, హైదరాబాదులో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) బుధవారం తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమం వైటిపిఎస్ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసినట్లు ప్రకటించినప్పటికీ, ఉన్నతాధికారులు, మంత్రుల సూచన మేరకు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు మార్పు చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను తరలించేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీర్లపాలెం గంగమ్మ గుడి వద్ద రెండు బస్సులు, సాతండ మొండి కట్ట మైసమ్మ గుడి వద్ద ఒక బస్సు, తాళ్ల వీరప్పగూడెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద మూడు బస్సులు మొత్తం 6 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం ఐదు గంటలకే బస్సుల వద్దకు చేరుకొవలసిందిగా ఎమ్మెల్యే కోరారు. నియామక పత్రాలు తీసుకున్నా అనంతరం తిరిగి మరల వారి వారి గ్రామాలలో విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగస్తుడిగా హుందాతనం ఉట్టిపడేలా తయారై రావాలని కోరారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట : చైర్మన్ రాజేష్.



**నడిగూడెం ,ఆగస్ట్ 20, ప్రజా జ్యోతి:**

రైతు సంక్షేమానికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పెద్దపీట వేస్తుందని సంఘ చైర్మన్ గోసుల రాజేష్ అన్నారు. బుధవారం నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సంఘం పరపతి ఆధ్వర్యంలో గొర్రెల మేపుకొనుట యూనిట్ కు మంజూరు అయిన దీర్ఘకాలిక రుణం 8 00,000/- రూపాయల చెక్కును లబ్ధిదారులు గుండు శిరీష నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సహకార సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో రుణాలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీఈవో సిహెచ్ శ్రీనివాస్ రావు, రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి) :**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.హాలియా సర్కిల్ పరిధిలో గల గ్రామాలలో ఏర్పాటు చేసే ప్రతి విగ్రహానికి పోలీస్ అనుమతి తీసుకోవాలని,అలాగే ప్రతి విగ్రహానికి ఒక నంబర్ ఇవ్వడం జరుగుతుందని ఆ నంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో సమాచారాన్ని అందించి నిమజ్జనం చేసుకోవాలని తెలిపారు. నవరాత్రులు పూర్తి అయ్యేవరకు ఉత్సాహ కమిటీ సభ్యులు ప్రతిరోజు సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని తెలిపారు.శాంతి భద్రతలు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి పెళ్లిరోజు వేడుకలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 20( ప్రజా జ్యోతి ):**

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మి పెళ్లిరోజున చిల్లపురం %ాజ% సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్ వారి పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదల ఆకలి నిలయం అయిన మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 356రోజున ,నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు బిక్షాటన చేసేవారికి 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా జనం మధ్యన ఉండి ప్రజాసమస్యలను తెలుసుకునే నిజమైన నాయకులు రాజగోపాల్ రెడ్డి తను



మాట్లాడుతూ ఈ సంస్థ ను ఎన్నో రోజులగా చూస్తున్న ప్రతిరోజు 100మందికి ఉచిత భోజనంని అందించటం చాలా గోప్ప విషయం, భగవంతుని రూపం ఎంతో నీష్ట నిబద్దత కలిగినవ్యక్తి ధైద నాగరాజు అని తెలిపారు . ఈ సంస్థకు మా సహాయాసహకారాలు ఉంటాయి అని తెలియజేశారు.

# ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదే

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నల్లగొండ ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చి నవభారత నిర్మాణానికి నాంది పలికాడని అన్నారు. అదేవిధంగా వాణిజ్య రంగాన్ని ఎంతో మెరుగుపరచాడని పేర్కొన్నారు. సుస్థిర పాలన కొనసాగించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాడని అన్నారు. చిన్న వయసులోనే ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించాడని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నాడని,ఓట్ల చోరీపై పోరాటాలు చేస్తున్నాడని అన్నారు.వచ్చే లోక్ సభ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులంతా గెలుపొందే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ శంకర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, ఎండి ఇంతియాజ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇటికాల శ్రీనివాస్, దుబ్బ అశోక్ సుందర్, కంచర్ల ఆనంద్ రెడ్డి, జహంగీర్ బాబా, వంగాల అనిల్ రెడ్డి, పోలే జయకుమార్, గురిజ వెంకన్న గౌడ్, పిల్లి రమేష్ యాదవ్, ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, పోలేపల్లి రుద్రమ్మ, చింత గోపాల్, కెవిఆర్ సతీష్, పెరిక హరిప్రసాద్, దాసరి విజయ్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి :

**నడిగూడెం ,ఆగస్టు 21, ప్రజా జ్యోతి:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి కోరారు.బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రహ ధారులపై మండపాలు ఏర్పాటు చేయవద్దని,డీజే లకు అనుమతి లేదన్నారు. విద్యుత్ సౌకర్యానికి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. సమావేశంలో తహసిల్దార్ సరిత,యస్ఐ జి అజయ్ కుమార్, లైన్ మెన్ కాసాని శ్రీను, పోలీస్ సిబ్బంది,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు కోసం పోరాడాలి

### 22న జరిగే సదస్సులో గిరిజనులు పాల్గొనాలి

### జీపు జాతాలో పాల్గొన్న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

**సంస్థాన్ నారాయణపురం,**




ఆగస్టు 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించే రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును మంజూరు చేసే వరకు ప్రజలంతా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస చారి కోరారు. ఈనెల 22న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు కోసం జరిగే సదస్సులో పాల్గొనాలని చౌటుప్పల్, నారాయణపురం మండలాలలో జీపు జాత నిర్వహించారు. బుధవారం రోజు తంగడపల్లి, దామెర, కొయ్యలగూడెం, నాగారం ,పీపుల్ పహాడ్, అల్లాపురం, తంబావి తండా, రాచకొండ, తిప్పాయిగూడెం తదితర గ్రామాలలో జీపు జాతాను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచకొండ ఎత్తిపోతల పథకం మంజూరు అయితేనే ఈ ప్రాంతాలన్నింటికీ సాగునీరు అందుతుందని ప్రజలంతా ఈ పోరాటంలో పాల్గొనాలని కోరారు. ఇప్పటికే ఈ ప్రాంతానికి సాగునీరు లేక అనేక దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరాలు మారిన సాగునీరు మాత్రం రాక అన్ని వర్గాల ప్రజలు వ్యవసాయ రంగాన్ని వదిలిపెట్టి ఇతర రంగాల వైపు వెళ్ళిపోతున్నారన్నారు. కానీ ఈ సాగునీటి పథకాన్ని సాధించినట్లయితే ప్రతి ఎకరాకు కృష్ణ నీళ్లు వస్తాయని అందుకోసం కలిసికట్టుగా పోరాడాలని శ్రీనివాసచారి కోరారు. ఈ జీపు జాతలో సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, రైతు సంఘం నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, యాదయ్య, జంగయ్య, చింతకాయల నరసింహ, గుండు నరసింహ, చిలువేరు గాలయ్య, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి




**కోదాడ టౌన్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై 23న హైదరాబాదులో జరిగే ధర్నాకు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో విద్యారంగం పూర్తిగా సమస్యలతో వెనుకబడిపోయిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెండింగ్లో ఉన్న పీఆర్సీలు డీఏలను విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పాండురంగ చారి, కోదాడ టౌన్ ప్రధాన కార్యదర్శి సైదిరెడ్డి, కోదాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైసయ్య, శ్రీనివాసరావు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పరిశు భ్రతపై అవగాహన



**ఆలేరు, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలో విస్తృతంగా పారిశుద్ధ్య పరిశీలనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాస్, స్థానిక వైద్యురాలు డాక్టర్ సరిత మూడావత్ 11వ, 12వ వార్డులలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే వాడుకోవాలి అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వార్డు ఆఫీసర్లు, ఆర్ పిలు, పారిశుద్ధ్య కార్మికులు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు పరిశు భ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు.

## ప్రొఫెసర్ కోదండరాం పదవి ఉన్నా లేకున్నా కొనసాగుతూనే ఉంటాడు



**– మునుగోడు తెలంగాణ జన సమితి ఇంచార్జ్ కట్ట సైదులు**

**చండూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర సాధనకై నిరంతరం కొట్లాడి పోరాడి సాధించిన వారిలో ముఖ్యుడు ప్రొఫెసర్ కోదండరాం అని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విధితమే. అటువంటి నాయకునికి పదవులు ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధికై కొనసాగుతూనే ఉంటాడని మునుగోడు తెలంగాణ జన సమితి ఇన్చార్జి కట్ట సైదులు అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో ప్రొఫెసర్ కోదండరాం పై వ్యతిరేకం గా కోర్టు తీర్పు వస్తే బీఆర్ఎస్ నాయకులు ఎందుకంత సంబరడుతున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనర్హతపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే ఇచ్చింది. తెలిసీ తెలియక చాలా మంది మాట్లాడుతు న్నారు. ప్రో కోదండరాం పదవి లేకుంటే బాగుండు అని కొంత మంది అనుకుంటున్నారేమో. తెలంగాణ రాష్ట్రం కోసం హోర్నిశలు కష్టపడి బడుగు బలహీన వర్గాల అందరిని ఏకతాటిపై తీసుకువచ్చిన టీజేఏసీ తెలంగాణ విద్యావంతుల వేదిక అలాగే వివిధ సంఘాలతో కూడగట్టుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పటుకు కృషిచేసిన వ్యక్తి అని, ఎన్నో ఒడిదుడుకుల నుంచి కోదండరాం ప్రయాణం మొదలైందని అన్నారు. ఎమ్మెల్సీగా ఉన్నా లేకపోయినా జర్నీ ఆగదని, ప్రజా జీవితంలో ఉన్నప్పుడు పూలు పడుతాయి, రాళ్లు పడుతాయి ఇలాంటి విమర్శలు కొత్తేమీ కాదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల గురించి మాట్లాడను. సార్ పై చేస్తున్న ట్రోలింగ్ ను వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్న. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని విషయాలు మాట్లా డుతారు. చట్టాల ప్రకారం నిర్ణయాలు వస్తాయి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో మరియు తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర నాయకత్వం దీనిపై చర్చించాల్సి ఉంది

## నిబంధనలు అతిక్రమించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### సాయి బాలాజీ హాస్పిటల్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి...

**తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):**

అబార్షన్ వికటించి మహిళ మృతి కి కారణమైన మండల కేంద్రంలోని సాయి బాలాజీ హాస్పిటల్ ను బుధవారం జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య బృందం స్థానిక పోలీస్, వైద్యశాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఆర్ఎంపి వైద్యుడు బండి శ్రీనివాస్ ఆపరేషన్ కోసం వాడుతున్న యాంటీబయాటిక్ మందులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. హాస్పిటల్ లోని వార్డు గదులను మెడికల్ షాప్ ను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అతని గదిలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ డాక్టర్ల స్టాంప్స్ లు కన్సల్టెన్సీల డాక్టర్ల పేరుతో గల ఐడి కార్డ్స్ లను,లెటర్ ప్యాడ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎంపీ డాక్టర్లు నిబంధనలు



అతిక్రమించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. మృతి కారకుడైన వారిపై పోలీసు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు ఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ, డాక్టర్ నజియ, డాక్టర్ జి చంద్రశేఖర్, రావులపెల్లి ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ కు మొక్కను బహుక రించిన డివైఎఫ్ఐ నాయకులు.

**నడిగూడెం, ఆగస్ట్ 21, ప్రజా జ్యోతి:**

జిల్లా ఉత్తమ తహాశీ ల్దారిగా ఎంపికైన నడిగూడెం మండల తహసిల్దార్ సరిత ను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో మొక్కను బహూకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చేయాలని నడిగూడెం మండలాన్ని అభివృద్ధిలో జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని తాహ సిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, మండల కార్యదర్శి కేశగాని భద్రయ్య డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి నోసిన అంజి తదితరులు పాల్గొన్నారు.



# కుక్కలకు నూటికి నూరు శాతం వ్యాక్సిన్ వేయించాలి

## ప్రజలు కుక్కకాటుకు గురైన సందర్భంలో సంప్రదించేందుకుగాను అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా కుక్క కాటు కోసం హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో ప్రజల పై కుక్కల దాడులు, కుక్క కాట్ల పై సమీక్ష



నల్గొండ ఆగస్టు 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో కుక్కలకు నూటికి నూరు శాతం వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో ప్రజల పై కుక్కల దాడులు, కుక్క కాట్ల పై సమీక్ష నిర్వహించారు. అన్ని మున్సిపాలిటీలలో ఉన్న కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం నల్గొండ మున్సిపాలిటీలో మాత్రమే ఎనిమల్ బర్త్ కంట్రోల్ విభాగం ఉందని, ఇతర మున్సిపాలిటీలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ప్రజలు కుక్కకాటుకు గురైన సందర్భంలో సంప్రదించేందుకుగాను అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా కుక్క కాటు కోసం హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క కరిచిన తర్వాత తీసుకోవాల్సిన వ్యాక్సిన్, రేబిస్ వ్యాధి సోకితే దానిపరిణామాలపై అందరికీ అర్థమయ్యే విధంగా పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రేబిస్ వ్యాధి సోకిన వ్యక్తులు ఎలా ఉంటారో స్పష్టంగా తెలియజేసే ప్రయత్నం చేయాలన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న వారం, పది రోజుల్లో జంతు ప్రేమికులు కుక్కలను దత్తత తీసుకునే డ్రైవ్ ను ప్రారంభించాలని , అలాగే కుక్కలకు వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని, అనంతరం ఇతర మున్సిపాలిటీలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. కుక్కలను పెంచుకునే యజమానులు తప్పనిసరిగా కుక్కలకు వ్యాక్సిన్ వేయించడంతో పాటు, ఇంట్లో ఉన్న అందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కుక్కకాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, అంతేకాకుండా ఇమ్యునో గ్లోబలిన్ సైతం అందుబాటులో ఉందని, ఎవరికైనా కుక్క కరిస్తే వెంటనే వ్యాక్సిన్ తీసుకోవాలని చెప్పారు. కుక్కలకు వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత నమోదు చేసుకోవడమే కాకుండా తిరిగి ఎప్పుడు వ్యాక్సిన్ ఇవ్వాలో ఒక కార్డును జారీ చేయాలని అన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్క కాటు బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని, ముఖ్యంగా మిగిలిపోయిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయడం వల్ల వాటిని తినేందుకు వచ్చిన కుక్కలు మనుషులను కరుస్తున్నాయని , అందువల్ల రోడ్లపై మిగిలిపోయిన ఆరపదార్థాలు వేయవద్దని కోరారు. కుక్కలు కరుస్తున్నాయని ఎవరు కుక్కలకు ప్రమాదాన్ని తీసుకురాకూడదని, ఎట్టి పరిస్థితులలో కుక్కలను చంపవద్దని ఆమె స్పష్టం చేశారు. మున్సిపల్ ప్రాంతాలలో చెత్త ఉండే ప్రదేశాలను గుర్తించి తక్షణమే చెత్తను తొలగించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం చెత్త కుప్పలు తొలగించాలని, ఇకపై గ్రామీణ ప్రాంతం నుండి ఒక్క కుక్క కాటు కేసు కూడా రాకూడదని అన్నారు. చాలామంది కుక్కల యజమానులు ఉదయం సాయంత్రం సమయాలలో కుక్కలను బయటికి వదలడం జరుగుతున్నదని, ఆ సమయంలోనే అవి ప్రజలను కరిచేందుకు ఆస్కారం ఉందని, అలా కుక్కలను బయటకు వదిలే వారిని గుర్తించి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అన్ని మున్సిపల్ ప్రాంతాలలో కుక్కల ప్రేమికులు, పెట్ లవర్స్ క్లబ్ ల ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో సహా కుక్కకాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, కుక్క కరిచిన వారు తప్పనిసరిగా కుక్కకాటు తీవ్రతను బట్టి వ్యాక్సిన్ డోసులు తీసుకోవాలని, కుక్కలు పెంచుకునే వారు కూడా వ్యాక్సిన్ వేయించుకోవాలని, కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కుక్కకాటుకు కట్టుకట్టవద్దని, కులాయి కింద గాయాన్ని ఉంచి శుభ్రంగా కడగాలని తెలిపారు. కుక్కకాటు తీవ్రతను బట్టి వ్యాక్సిన్ డోసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ పెంచుకున్న కుక్కలకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఏనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా కలెక్టర్ కు తెలుపగా, మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి, జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ప్రముఖ విద్యావేత్త చిన్న వెంకట్ రెడ్డి మరణం పట్ల మంత్రి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి

### వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

**నల్గొండ ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**



స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన్న వెంకట్ రెడ్డి మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని విద్యా సంస్థలు నెలకొల్పి లాభాపేక్ష లేని విద్యను చిన వెంకట్ రెడ్డి అందించారని కొనియాడారు. ఆయన నెలకొల్పిన మూడు పాఠశాలలు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలుగా ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందిస్తూనేఉన్నాయనిఅన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు,విద్యా వేత్త అయిన చిన్న వెంకట్ రెడ్డి తో మంత్రికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి



**వలిగొండ ఆగస్టు 20 ప్రజా జ్యోతి**

రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని వలిగొండ పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన మహనీయుడు ఆయన అని రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు, పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బడుగు సత్యనారాయణ, బత్తిని సహదేవ్, పబ్బు సురేందర్, పాలకూర వెంకటేశం, ల వెంకన్న, ఐటి పాముల రవీంద్ర, చిలుకూరి సత్తిరెడ్డి, బత్తిని చిన్న నాగేష్ , కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ బాబా,కొండూరు సాయి, మారగోని మల్లయ్య, మారగోని నరసింహా, దండ మల్లికార్జున్, బత్తిని చిన్న వెంకటేష్, తదితర పాల్గొన్నారు.

## షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన



**కోదాడ టౌన్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలో కొమరబండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీమ్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.”

# బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



నాగారం ఆగస్టు 20 ప్రజా జ్యోతి

బహుజనుల రాజ్యాధికారం కోసం, పోరాడిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల కమిటి రాష్ట్ర కన్వీనర్ మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల కమిటి రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం సిఐ నాగేశ్వరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.మారయ్య లు హాజరై సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ మొల్కపురి పుల్లయ్య, నారగాని వీరయ్య, జేరిపోతుల సోమయ్య, మొల్కపురి మధు, మొల్కపురి వెంకన్న, చిలుకూరి మహేష్, మొల్కపురి మణి, మహేష్ గౌడ్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మురళీధర్, డాక్టర్ రామచంద్రన్ గౌడ్, సుందర్, గిరి, పడిశాల సురేష్, ములుగురి సోమలింగం, ఓరిగంటి రామస్వామి, ఓరిగంటి ఎల్లప్ప, మాంద్ర బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా కమిటీ అధ్యక్షుడిగా గుత్తికొండ మురళి ఎన్నిక



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం రోజున శ్రీ దుర్గా కమిటీ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గుత్తికొండ మురళి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాటి గణేష్ ఉపాధ్యక్షుడిగా పుట్టబత్తిని బాల నరసింహ ప్రధాన కార్యదర్శి అంబటి సాయినాథ్ కోశాధికారి పొట్టబత్తిని సురేష్ సహాయ కార్యదర్శి ఏర్వ విగ్నేష్ సభ్యులుగా బిల్లా రాము, కేమ విష్ణుమూర్తి,కేమ నరసింహ,కుడికాల రాజ్ కుమార్, దోర్నాల భవనబుషి, భోగ సిద్ధార్థ, రవ్వ నవీన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ సభ్యులు కొండ శ్రీనివాస్,సూరపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటె లక్ష్మణ్ సాయం.50 కీలోల సహాయం



రాజాపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన పెంట రామకృష్ణ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి అనంతరం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిర్రు లవన్, గౌటే దశరథ, మల్లేష్, వరిమడ్ల కనకయ్య, రమేష్, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, ఎనబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్ ఆగస్టు 20(ప్రజా జ్యోతి)

సీని యర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ యూని యన్ టియుడబ్ల్యుజే 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ జన్మది నోత్సవ వేడుకలను నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక రైల్వే ఫ్లై ఓవర్ వద్ద గల నల్లగొండ ప్రెస్ క్లబ్ లో జయశంకర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టు లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం యూనియన్ అధ్యక్షునిగా ఆయన సేవలను కొనియాడారు.పెద్ద సంఖ్యలో హాజరైన వివిధ మీడియా సంస్థల జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ ప్రత్యేక పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలియ చేయడంతో పాటు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.





## ఫోటో జర్నలిస్టులకు ఘన స న్మానం

నల్లగొండ జిల్లా కేంద్రం లో వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తున్న ఫోటో జర్నలిస్టులను నల్లగొండ ప్రెస్ క్లబ్, యూనియన్ సంయుక్త%శీ%గా ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా నుంచి ఎంపికైన నలుగురు జర్నలిస్టులు ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివా స్ కారింగు శ్రీనివాస్, వెంకన్న లతో పాటు కంది భజరంగ్ ప్రసాద్, చిలుముల నరేందర్ ను సైతం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యుజే 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ మాట్లాడుతూ.. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లా నుంచి నలుగురు జర్నలిస్టులు ఎంపిక కావడం అవార్డు స్వీకరించడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన వారు భవిష్యత్తు లో మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించి నల్గొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్, టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శేష రాజుపల్లి వీరస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, ప్రచార కార్యదర్శి ఉబ్బని సైదులు, నీలకంఠం మధు, కత్తుల యశ్వంత్, కత్తుల యాదగిరి, కంది బజరంగ్ ప్రసాద్, ముచ్చర్ల విజయ్, ముచ్చ ర్ల శ్రీనివాస్, కారింగ్ శ్రీనివాస్, చిలు ముల నరేందర్, కారింగు వెంకన్న, హరి, బోగరి రామకృష్ణ, లక్ష్మణ్ త దితరులు ఉన్నారు.

# గోపరాజుపల్లి నుండి వేములకొండ వరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేయాలి



వలిగొండ ఆగస్టు 20 ప్రజా జ్యోతి

గోపరాజుపల్లి నుండి వేములకొండ వరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం గోపరాజుపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో గుంతల మయమై నీటితో నిండిన వేముల కొండకు వెళ్లే మట్టి రోడ్డును గ్రామస్తులు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపరాజు పల్లి గ్రామం నుండి వేములకొండకు వెళ్లే మట్టి రోడ్డు వెంట అనేక మంది రైతులు తమ పంట పొలాలకు వెళుతుంటారని పెద్ద స్థాయిలో గుంతలు పడి వాటిలో నీరు నుండి రైతులు మరియు ఆ రోడ్డు వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఎక్కడ ఏ గుంట ఉందో అర్థం కాని, ఎక్కడ పడిపోతారో తెలియని పరిస్థితి ఉన్నదని వెంటనే స్థానిక అధికారులు ఎమ్మెల్యే పట్టించుకోని గోపరాజుపల్లి నుండి వేములకొండ వరకు మరియు మునిపంపులకు వెళ్లే రోడ్లకు మెటల్ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

# ఆలేరులో బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ

ఆలేరు, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నారి మహిళా ఆరోగ్య సంకల్పం, ప్రియదర్శిని ఉడాన్ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాలికలకు ఉచితంగా సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా మహిళా కాంగ్రెస్ తరఫున ఉచితంగా శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేస్తున్నామని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాలికలు, మహిళలు సురక్షితంగా ఉండడం, భవిష్యత్‌లో క్యాన్సర్ మరియు రిప్రొడక్టివ్ సమస్యలను నివారించడం అని తెలిపారు. రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారు. కంప్యూటర్, టెలికాం రంగాలలో సంస్కరణలతో దేశాన్ని ప్రపంచ పోటీలో నిలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, యువతకు ఓటు హక్కు వయస్సు 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. జవహర్ రొజ్‌గార్ యోజన వంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేశారు. దేశాన్ని టెక్నాలజీ వైపు నడిపించి, ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిచేలా పునాదులు వేశారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, గర్ల్స్ హైస్కూల్ హెడ్‌మాస్టర్లు లక్ష్మి, దాసరి మంజుల, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు పడమటి పావని (స్టేట్ సెక్రటరీ), కవిత (జిల్లా జనరల్ సెక్రటరీ), వనజ రెడ్డి, సిద్ధి లక్ష్మి, మాధవి, ఝాన్సీ, నవనీత, నాగలక్ష్మి, పాము అనిత, భానుమతి, రేణుక, సరోజనమ్మ, సంధ్య, పాల్గొన్నారు.



# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీ

రామన్నపేట,ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి)

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ అన్నారు. బుధవారం నాడురామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్,మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం,కొత్తపెల్లి అబ్రహం కుమార్, గురజాల అంజిరెడ్డి,కోట సుధాకర్,కేశవ దాస్ వెంకటేశం,ఆముద లక్ష్మణ్,కె అనంత కుమార్ ,గురుకు శివ,మేడి శంకరయ్య,గొలుసుల ప్రసాద్, మోటె రమేష్,పెద్ద గోని వెంకటేశం, ఎండి కరీం,మీర్జా ఖదీర్ ,మహమ్మద్ రిజ్వాన్,మోటె మహేష్,ఎండి అజార్,రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలి: పిడి అజయ్ సింగ్



రాజపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో మరింత వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎల్. విజయ్ సింగ్ తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఏఈ కోటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లకు తగు సూచనలు ఇచ్చారు. బిల్లు మంజూరి కోసం ప్రతి బుధవారం వరకు తీసిన ఫోటోల లబ్ధిదారులకు సోమవారం రోజు డబ్బులు మంజూరి అవుతాయని అన్నారు. కొన్ని టెక్నికల్ కారణాలవల్ల లబ్ధిదారులకు జాప్యం జరుగుతుందని, వాటిని సరిచేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల హౌసింగ్ అధికారి, మండల పరిషత్ కార్యాలయం కు వెళ్లాలని పీడి చెప్పారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9398 ఇండ్లు మంజూరు కాగా 1749 మొదలు కాలేదని, 7649 ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ జరిగినట్లు, బేస్మెంట్ వరకు 4405 ఇండ్లు నిర్మాణం జరిగాయని, రూఫ్ వరకు 512 ఇండ్లు, స్లాబ్ లెవెల్ వరకు 172 ఇండ్లు నిర్మాణంలో ఉండగా ఏడు గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాజపేట మండలంలో 471 ఇండ్లు మంజూరు కాగా 53 ఇండ్లు మొదలు కాలేదని 418 ఇండ్లు మార్కింగ్ జరిగాయని 244 ఇండ్లకు బేస్మెంట్ వరకు బిల్లు వచ్చిందని 22 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు బిల్లులు మంజూరి అయ్యాయని, 7 ఇండ్లు స్లాబ్ లెవెల్ వరకు రాగా, ఒక ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని పిడి వివరించారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి.

రాజాపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి )

ప్రశాంత వాతావరణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ కోరారు. పోలీస్ స్టేషన్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, బాధ్యులు,ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. వినాయక మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ నిమజ్జన సమయంలో ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇతర మతస్తులకు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఆటంకాలు చేయకుండా వినాయక నవరాత్రి ఉత్సవాల పండుగను ఆనందంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల వినాయకుని ఏర్పాటు చేసే వివరాలను పోలీసులకు తెలపాలని సూచించారు.



## నాంపల్లిలో వైభవంగా బోనాల ఉత్సవాలు



నాంపల్లి, ఆగస్టు ,20 (ప్రజాజ్యోతి):

నాంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం ఘనంగా ఎల్లమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ అమ్మవార్ల బోనాలు అంగరంగ వైభవంగా ఉత్సవాలు డీజే,డప్పు సప్పుల్లతో చిన్నారుల ఆట పాటలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, కోళ్లు మేకలు సమర్పించారు.భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో ,భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, తమ కోరికలు నెరవేర్చాలని ప్రార్థించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సావాలను జరుపుకున్నారు. మహిళలు, భక్తులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల పరామర్శ

రామన్నపేట,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)

కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మల్లికార్జున స్కూల్స్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాదులోని వారి స్వగృహంలో వారిని పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి,గుత్తా నర్సింహా రెడ్డి, జెల్ల వెంకటేష్,గురజాల రాంరెడ్డి ఎర్ర శేఖర్ గౌడ్, సాగర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వేదాంత శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొందిన క్రిస్టఫర్‌కు ఘన సన్మానం

ఆలేరు, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):



ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన ఒగ్గు క్రిస్టఫర్ వేదాంత శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టర్ పట్టా పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఆలేరు మండల హోలీ ఫైర్ చర్చి ఆధ్వర్యంలో అధ్యక్షుడు జీవరత్నం సారథ్యంలో జరిగిన దైవాసవాకులా కాపారుల సమావేశంలో క్రిస్టఫర్‌ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.క్రిస్టఫర్ మాట్లాడుతూ వేదాంత శాస్త్రంపై లోతైన అధ్యయనం, పరిశోధన ఫలితంగానే పీహెచ్డీ డాక్టర్ పట్టా లభించిందని, ఈ విజయానికి ప్రేరణనిచ్చిన గురువులకు, చర్చికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.పట్టుదలతో కృషి చేస్తే విశ్వవిద్యాలయ స్థాయిలో ఉన్నత పరిశోధన పట్టాలు పొందవచ్చని ఆయన నిరూపించారు.కార్యక్రమంలో పాస్టర్లు భూషణం, క్రిస్టోఫర్, జాన్ నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొని ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా రాకేష్

చింతలపాలెం, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ మతీన్ పత్తి మిల్లు లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కిష్టాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ , ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా పెద్ద పొంగు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, కో-ఇంచార్జి ఏపూరి రాజు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచాలని, రానున్న



రోజుల్లో హైదరాబాద్ లో జరగనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాకేష్ కుమార్, శ్రీను మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఆరోన్, యేసు, రవీంద్ర, గోపి, అశోక్, సునీల్, రవి, మాణిక్యరావు, రామారావు, సోమయ్య, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాధవనగర్ అభివృద్ధికి కృషి చేయాలి



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)

అందరూ కలిసికట్టుగా ఉంటూ మాధవనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని మహాజన సంఘము అధ్యక్షులు సీత శ్రీరాములు శ్రేష్టి అన్నారు. బుధవారం రోజున మున్సిపాలిటీలోని మాధవనగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం కమిటీ మరియు దేవాలయ అభివృద్ధి నూతన కమిటీలచే మహాజన సంఘము అధ్యక్షులు సీత శ్రీరాములు శ్రేష్టి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అధ్యక్షులు భారత లవకుమార్ ఉపాధ్యక్షులు అంకం మురళి, సురేపల్లి రాము, అంకం పాండు, గంజి అంజయ్య, అధ్యక్షులు యంబ యాదగిరి కమిటీ అధ్యక్షులు గంజి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంపు



హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి)

100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హాలియాలో పురపాలక సంఘంలో మెగా హెల్త్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ,మెడికల్ స్టాఫ్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులు,మెప్మా రిసోర్స్ పర్సన్లు,మున్సిపల్ సిబ్బంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గా రెడ్డి,టిఎంసి పద్మ, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు...భారీగా తరలివచ్చిన భక్తజనం.!

హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణం అనుముల గ్రామాలలో బుధవారం శ్రావణమాస బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దకాపు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామదేవతలు ఈదమ్మ, ముత్యాలమ్మ,బొడ్రాయి వద్ద నైవేద్యం పెట్టీ పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు కార్యక్రమంలో కుందూరు రాజేందర్ రెడ్డి,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,సభావత్ పాండు నాయక్,ముజ్జ శివరామయ్య,చిందే లక్ష్మణ్,పాంపాటి శ్రీనివాసులు, చెరుపల్లి ముత్యాలు,నకిరేకంటి సైదులు మాదిగ,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,నామిని సుధాకర్,దండ రావిరెడ్డి,కుందూరు రాజిరెడ్డి వివిధ కుల సంఘ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి

## సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

## రామన్నపేటలో ఘనంగా ప్రజానాట్యమండలి వీధినాటకోత్సవాలు

రామన్నపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి





ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో జానపద వీధి నాటకోత్సవాలకు గ్రామీణ వృత్తి కళాకారులు వందలాది మంది హాజరై స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం నుండి ర్యాలీగా రావడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జానపద కళాకారుల భారీ ప్రదర్శనను ప్రజానాట్యమండలి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జరిగిన వీధినాటక ఉత్సవాల సభలో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి ప్రజా పోరాటాల వరకు ప్రజానాట్యమండలిది వన్నెతెగ్గని పాత్ర అని అన్నారు. జానపద రూపాలు అంతరించిపోతున్న ఈ తరుణంలో సబ్బండ కళారూపాల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని ప్రజా కళలకు చావులేదని, భూ ప్రపంచం ఉన్నంతవరకు, ప్రజా పోరాటాలు ఉన్నంతవరకు పాటకు ప్రాణం ఉంటుందని అన్నారు. రామన్నపేట మండల ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సుద్దాల హనుమంతు నడయాడారని వారి యాదిలో కళా ప్రదర్శన నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు.ప్రజా పోరాటాలకు ఆయుధం ఇచ్చింది కళారూపాలే అని మాజీ శాసనమండలి సభ్యులు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో వస్తున్న వింత పోకడలో ప్రజా కళలు పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళుతున్నాయని. సినిమాలు ఇతర రూపాల్లో అవి వికృత రూపం దాల్చుకుంటున్నాయని అన్నారు. ప్రజానాట్యమండలి ప్రజల కళారూపాలను భుజానికి ఎత్తుకొని ముందుకు పోవాలని అన్నారు. అనంతరం చందు యక్షగానం భాగవతం కోలాటం డబ్బులు బుర్రకథలు అనేక కళారూపాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్, ప్రజా గాయని వేముల పుష్ప, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ నాయకులు ఎండి జహంగీర్ , ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్ల పెల్లి ముత్యాలు, దేశపాక రవి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కూరెళ్ళ నరసింహ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు మేడి పృధ్వి, గంటపాక శ్రీకృష్ణ, కందుల హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లల పెంటయ్య ,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

రామన్నపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీని ఆయన దేశానికీ చేసిన సేవలు మరువలేనివని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్,మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం,కొత్తపెల్లి అబ్రహం కుమార్, గురజాల అంజిరెడ్డి,కోట సుధాకర్,కేశవ దాస్



వెంకటేశం,ఆముద లక్ష్మణ్,కె అనంత కుమార్ ,గురుకు శివ,మేడి శంకరయ్య,గొలుసుల ప్రసాద్, మోటే రమేష్,పెద్ద గోని వెంకటేశం, ఎండి కరీం,మీర్జా ఖదీర్ ,మహమ్మద్ రిజ్వాన్,మోటె మహేష్,ఎండి అజార్,రవీందర్, రాజు పాల్గొన్నారు

# ఈనెల 31న కోదాడకు మందకృష్ణ మాదిగ రాక



కోదాడ టౌన్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):

ఈరోజు 20-08-2025 నాడు కోదాడ పట్టణం ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్ అనుబంధ సంఘాల కోదాడ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత ఏపూరి రాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ముఖ్యఅతిథిగా. బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి విచ్చేసిన అనంతరం మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అయినటువంటి వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలకు, 4000 రూ, వికలాంగులకు 6000 రూ, పూర్తి పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి 15000 రూ పెన్షన్లను ఇవ్వాలని ఈనెల 31న కోదాడ పట్టణంలోని ఆర్‌ఎస్సీ ఫంక్షన్ హాల్ లో జరిగే వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారుల నియోజకవర్గ మహాసభలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు,ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,వి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి , ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు యతాకుల యల్లయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా సీనియర్ నాయకులు పులి నాగేశ్వరరావు, నూకపంగు గురవయ్య, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు, నడిగూడెం ఎం.ఎస్.పిమండల అధ్యక్షులు మిట్ట గనుపుల పి ఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ దాసరి రవి, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండల వెంకన్న



**నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):**

భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్నను, జిల్లా కార్యదర్శి తాటి పాముల శివకృష్ణను నార్కట్ పల్లి మండల అధ్యక్షుడు మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ నెంబర్ నడింపల్లి శ్రావణ్ కుమార్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, పావని, వాసుదేవ్ పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే పోలీస్ ధ్యేయం: సీఐ రామకృష్ణారెడ్డి.



**నడిగూడెం, ఆగస్టు 23 ,ప్రజా జ్యోతి:**

ప్రజల రక్షణే ప్రధాన ధ్యేయంగా పోలీసులు పని చేస్తారని కోదాడ మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం రాత్రి నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు గ్రామాల్లో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం చేపట్టి ప్రజలకు పోలీసులతో భరోసా కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదనీ, హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మం డలం లో శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజల సహకరించ ాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్ఐ జి. అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదీర్, నాగేశ్వరరావు,శ్రీను,పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు సందీప్ జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 20( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ పార్టీ యువ నాయకులు బెల్లి సందీప్ యాదవ్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకల్లు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నలగాటి ప్రసన్న రాజ్, రాజా మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లోనే గణేష్ మండపాలకు అనుమతులు : సీఐ మన్మధ కుమార్




చౌటుప్పల్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల కోసం నిర్వాహకులు ఆన్‌లైన్‌లోనే అనుమతి తీసుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పోలీసశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్‌పోర్టల్ %ఞ్రజూం://జూశీశ్రీఱఎవజూశీఊశ్రీ.ం జూశీశ్రీఱఎవ.ꣳశీజ.ఱఅ/ఱఅనవఞ.ఞ్రఎ % వెబ్‌సైట్ ద్వారా అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఈ వెబ్‌సైట్ ద్వారా వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ పరిధిలోని అధికారులు వాటిని పరిశీలించి గణేష్ మండపాల ఏర్పాటుతో పాటు నిమజ్జన అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తారని పేర్కొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

చివ్వెంల ఆగస్టు 20(ప్రజా జ్యోతి):వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నందు డీఎస్పీ సీ ఐ,ఎస్ ఐ హాజరై సామాజిక అంశాలపై పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు,జైలు శిక్షలు,వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల




గురించి వివరించారు.జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని ,ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని ,క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు .సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూ డదని కోరారు.నేర్వాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతం గా ఉన్నాయని విజ్ఞప్తి చేశారు.

# గర్భిణీ స్త్రీ మృతి కేసులో 7 గురు నిందితుల అరెస్ట్

### లింగ నిర్ధారణ లో తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి)**

:లింగ నిర్ధారణ పరీక్ష చేయించి అబార్షన్ చేయించిన భర్తను,అబార్షన్ చేసిన ఇద్దరు ఆర్ఎంపీలను,స్కానింగ్ పరీక్ష నిర్వహించిన వారిని మరియు సహకరించిన వారిని అరెస్టు చేయడం జరిగింది.కేసు వివరాలను సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్.ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నేరము,అర్హత లేకున్నా వైద్యం చేయడము నేరము.వైద్య చట్టాల ప్రకారం మరియు ముందస్తు లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు.కడుపులో ఉన్నది ఆడబిడ్డ మగ బిడ్డ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయించి ఆడబిడ్డ అని తేలడంతో తుంగతుర్తి పట్టణంలో ఓ ప్రైవేట్ క్లినిక్ నందు అబార్షన్ చేయగా మహిళా మృతి చెందినది ఇది చట్టవిరుద్ధము.మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్యకు కడుపునొప్పి రాగా తుంగతుర్తిలో సాయి బాలాజీ హాస్పిటల్ కు తీసుకువచ్చి పరీక్షలు చేయించినాము, బిడ్డ అడ్డం తిరిగింది అని చెప్పు వైద్యం చేయగా తీవ్రంగా అస్వస్థతకు గురి అయినది, వెంటనే ఖమ్మంలో వైద్యం చేయించడానికి తీసుకెళ్లామని అయినప్పటికీ నా భార్య చనిపోయినది అని చికిత్స చేసిన బండి శ్రీనివాసు ఆర్ఎంపీ డాక్టర్ నాభార్య మరణానికి కారకుడని ఫిర్యాదు ఇవ్వగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశాము, ఇందులో ఆర్ఎంపి డాక్టర్ ను విచారించగా మృతురాలి భర్త మూడవసారి కూడా ఆడబిడ్డ ఉన్నదని అబార్షన్ చేయాలని మా హాస్పటల్ కు తీసుకుని వచ్చారు,అబార్షన్ చేసే క్రమంలో విజిత కు అధిక రక్త స్రావం జరిగినది ఖమ్మం తీసుకెళ్లగా చనిపోయినట్లు దర్యాప్తులో తేలినది.భర్త తప్పుడు పిర్యాదు చేశారు.తుంగతుర్తి సి ఐ నరసింహారావు అధ్వర్యంలో కేసు దర్యాప్తు చేయడం జరిగినది.నేరం సంఖ్య 108/25 ప్రకారము భారతీయ న్యాయ సంహిత,మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సెక్షన్ 23,సెక్షన్ 3 మరియు ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నటల్ డయాగ్నస్టిక్స్ టెక్నిక్స్ చట్టం 1994 ప్రకారం దర్యాప్తు చేసి 7 గురు నిందితులను అరెస్ట్ చేశాము.నేరం విధానం

బయగల శ్రీను వయసు 33 సంవత్సరాలు గ్రామం గోరంట్ల మద్దిరాల మండలం ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు,ఇతన భార్య విజిత మూడవసారి గర్భం దాల్చడంతో గర్భంలో ఉన్నది ఆడ మగ అని ఖమ్మం పట్టణంలో స్కానింగ్ చేయించి ఆడపిల్లని తెలవగా అబార్షన్ చేయించాలన్న ఉద్దేశంతో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాస్ ను సంప్రదించి అబార్షన్ చేయడానికి పూనుకుంటారు. %ూా%1 బండి శ్రీనివాస్ %ూా%7 పానుగంటి సతీష్ తో కలిసి ఐదో నెల గర్భవతి అయిన విజితకు శుక్రవారం రోజున తుంగతుర్తి మండల కేంద్రంలో సాయి బాలాజీ హాస్పిటల్ నందు అబార్షన్ చేయడం జరిగినది. ఈ అబార్షన్ వికటించి తీవ్రతస్రావం జరగడంతో మహిళ మృతి చెందడం జరిగింది. 5వ నెల గర్భవతి అయిన విజితకు తన భర్త ఖమ్మంలో %ూా%5 తుమ్మ చర్ల అరుణ అనే నర్సును సంప్రదించి లింగ నిర్ధారణ పరీక్ష చేయించడం జరిగినది. ఈ పరీక్షను ఖమ్మం పట్టణంలో %ూా%6 పోలంపల్లి కల్పన అనే మహిళ నిర్వహిస్తున్న కల్పన క్లినిక్ నందు చేయడం జరిగినది.ఖమ్మం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ %ూా%3 సంపేట అశోక్ స్కానింగ్ పరికరంతో కడుపులో ఉన్నది ఆడ మగ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయడం జరిగినది,సంపేట అశోక్ కు %ూా%4 పులి వీరభద్ర రావు లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానర్ ను సమకుర్చినట్లు గుర్తించడం జరిగినది.గర్భంలో ఉన్నది ఆడ మగ అనే లింగ నిర్ధారణ కోసం ముందస్తు పరీక్షలు చేయడం నేరము, ఇలాంటి చర్యలకు పాల్పడితే వైద్య చట్టాల ప్రకారము మరియు




ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధ చట్టం ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఇలాంటి వాటికి సహకరించిన, ప్రేరేపించిన ఆలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చేస్తామని అన్నారు.గర్భవిచ్ఛితికి సంబంధించిన మందులు అమ్మిన సహకరించిన అలాంటి ఆసుపత్రులను మెడికల్ షాపులను సీజ్ చేయడానికి మెడికల్ కౌన్సిల్ కి రిఫర్ చేస్తామని డిఎస్పి తెలిపారు,అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇంచించాలి అని డి.ఎస్.పి తెలిపినారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కేసును లోతుగా విచారణ చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్ చేసిన, దీనికి సహకరించిన 7గురు నిందితులను గుర్తించి ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.